జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 పేజీలు : 05



# బిజెపి హటావో భారత్ బచావో

- మంత్రి పొన్నం పిలుపు
- కరీంనగర్ లో ఓటు అడిగే అర్హత వినోద్ కుమార్‌కు లేదు
- ఏ మొఖం పెట్టుకొని వీళ్ళు ప్రజల్లోకి వస్తున్నారు?
- దేశాన్ని అభివృద్ధిలో నడిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే
- జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్
- కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- నాన్న స్పూర్తితో అభివృద్ధికి పాటుపడతా
- నాకే కాక ఎవరికి సీటు వచ్చినా గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుదాం.
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:–బిజెపి హటావో భారత్ బచావో.. నినాదంతో ముందుకు సాగి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెడదామని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లోకసభ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమావేశం గురువారం మానకొండూరు నియోజకవర్గంలోని అలుగునూరులోని ఓ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్ల పాలన కొనసాగించిన టిఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ గొంతుకను పార్లమెంట్లో వినిపిస్తానని ప్రగల్భాలు మిగతా 2లో..

# భలే.. భలే.. తాటి ముంజలు

## ఎండాకాలంలో 'ఐస్ ఆపిల్స్'కు డిమాండ్

- వేసవి తాపం నుంచి ఉపశమనం
- ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఎన్నో



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) : తెలంగాణలో తాటికల్లు ఎంత ఘనమో, తాటిముంజలూ అంతే. ఎండకాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్లతెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి, నోరూరిస్తాయి. తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' అంటూ ఆపిల్ పండ్లకు సరి సమానమైన స్థానం ఇచ్చారు. తాటి ముంజల్ని తాటి కన్నులు అనీ అంటారు. పోషకాల్లో మేటి అయిన ముంజలను జనాలు ఇష్టంగా కొనుక్కొని తింటారు. మెట్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీటి విక్రయాలు విరివిరిగా జరుగుతున్నాయి.

**తాటిముంజల మజాయే వేరులే...**

ఐస్ యాపిల్ లేదా తాటి ముంజలు అని అంటారు. ఎండాకాలంలో ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తుంటాయి. సిటీల్లో ఆకుల మధ్యలో ఉంచి అమ్ముతుంటారు. లేత తాటి ముంజలు ఎండ వేడిమి నుంచి కాపాడతాయి. తాటిముంజలు తినడం కూడా ఓ స్టైలే. పట్టణాలు, నగరాల్లో మిగతా 2లో..





## భూగర్భ జలాలు పెంపొందించడం
# మనందరి బాధ్యత

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ –18: భూ గర్భ జలాలను పెంపొందించడం మనందరి బాధ్యత అని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా మిగతా 2లో..



## భూగర్భ జలాలు పెంపొందించడం మనందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి..
కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకో వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన



సుల్తానాబాద్, 18 (ప్రజా జ్యోతి): మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో గురువారం భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనల్లో భాగంగా వేద పండితులు గూడా రమేష్ శర్మ ఆధ్వర్యంలోని 10 మంది వేద బ్రాహ్మణో త్తములచే అఖండ దీపారాధన యాగశాల ప్రవేశం రక్షాబం ధనం గణపతి పూజా కార్యక్రమం పంచగవ్య ప్రాసనం అగ్ని ప్రతిష్ట వివాహిత దేవత హోమముల పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పూసాల గ్రామానికి చెందిన గుర్రాల మల్లేశం బుర్ర శ్రీనివాస్ గౌడ్ పురం ప్రేమ్ చందర్ రావు కోట రంగారెడ్డి వేగోళం అబ్బయ్య గౌడ్ వేగోళం శంకర్ గౌడ్ వలస నీలయ్య పురం రమణ తమ్మనవేని సతీష్ కంకణాల తిరుపతి కొయ్యడ రమేష్ అలుగువెల్లి తిరుపతిరెడ్డి చొప్పరిసుమన్ ఉస్తెం రవీందర్ గుర్రాల శ్రీనివాసుల దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేగోళం శ్రీనివాస్ గౌడ్ తో పాటు సాంబమూర్తి పాల్గొనగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత అన్ని వర్గాల ఆమోదంతో అందరి సహకారంతో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి కార్యక్రమాన్ని 18 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

## చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

కోరుట్ల టౌన్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) : ఈనెల 20న కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘ రాజకీయ కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కోరుట్ల నియో జకవర్గ కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక హోమం, నిర్వహిస్తున్నామని, బాబు మళ్లీ ఏపీ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని, వివిధ మండలాలలో మండల నాయకులను బాబు పుట్టినరోజు కార్యక్రమాలను విజయవంతం చేయాలని వివిధ మండలంలోని మండల నాయకులను విజ్ఞప్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జరిగే కార్యక్రమానికి టిడిపి నాయకులు పార్టీ క్రియాశీల కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు పార్టీ అభిమానులు, శ్రేయోభి లాషులు, మాజీ ప్రజాప్రతినిధులు ,మహిళా సోదరిమణులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భలే... భలే.. తాటి ముంజల్

మొదటిపేజీ తరువాయి..
స్పూన్లు, ఫోర్కులతో తింటారు. కానీ, పల్లెల్లో అప్పటికప్పుడు తాటికాయ ఒలిచి బొటన వేలితో తీసుకుని తింటుంటే ఆ మజాయే వేరు. మానవ శరీరానికి ఎక్కువ మేలు చేసేవి తాటి ముంజలు. కేవలం వేసవిలో మాత్రమే ఇవి విరివిగా లభిస్తాయి. గ్రామాల్లో తాటిచెట్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ ముంజలు విరివిగా దొరుకుతుంటాయి. సిటిల్లో మాత్రం భారీ రేటు పెట్టి కొనుగోలు చేయాల్సిందే.

**వీటిని తింటే తక్షణ ఎనర్జీ...**

వేసవి అంటేనే మండే ఎండలు. భానుడి ప్రతాపం నుంచి బయట పడేందుకు రకరకాల దారులు వెతుకుతుంటారు. కడుపులో 'చల్లచల్లగా ఏం వేద్దామా' అని ఎదురు చూస్తుంటారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు ఓ చక్కటి పరిష్కారం తాటిముం జలు. వీటిలో నీటి శాతం పుష్కలం. నాలుగు ముంజలు గుటుక్కు మనిపిస్తే 'డీహైడ్రేషన్' సమస్యే ఉండదని నిపుణులు తేల్చారు. అదనంగా తక్షణ ఎనర్జీ లభిస్తుంది.

**పోషకాల గని తాటి ముంజలు**

మన దాహార్తిని తీర్చి, శరీరానికి చల్లదనాన్నిస్తాయి. ఎన్నో పోషకాలనూ అందిస్తాయి. తాటిముంజల్లో విటమిన్–బి, ఐరన్, క్యాల్షియం పుష్కలం. వీటిలోని నీరు అధిక బరువు



సమస్యను పరిష్కరించడంలో సాయపడుతుంది. వికారం, వాంతులు వంటి లక్షణాలు ఇబ్బంది పెడుతున్నప్పుడు తాటి ముంజల్ని తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కొంతమం దికి ఎండకాలం మొహం మీద పొక్కులు వస్తుంటాయి. ముంజల్ని కనుక తింటే, ఆ ఇబ్బంది ఉండదని నిపుణులు అంటారు. తాటి ముంజలకు ఔషధగుణం ఉంది. లివర్ సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. వీటిలోని పొటాషియం శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గుముఖం పడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా జరుగు తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు, వయసు పైబడిన వారికి ఇవి మరింత మంచి ఆహారం.

**పొట్టు తీయకుండా తినాలి..**

చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుం టాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టువల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది.కొబ్బరిని ఇష్టపడే వాళ్లంతా తాటిముంజల్నీ ఇష్టపడతారు. దీని రుచి లేత కొబ్బరి మాధుర్యాన్ని తలపిస్తుంది. అలసిన వేళ ముంజలు మహాశ క్తినిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం, ఈ వేసవిలో తాటిముంజ లకు జైకొడదాం మరి.

**ఎండాకాలంలో 'ఐస్ ఆపిల్స్' కు డిమాండ్**

ఎండాకాలంలో లభించే తాటి ముంజలకు భలే డిమాండ్ ఉంటుంది. వేసవి తాపం నుంచి ఇవి రక్షించడంతో ప్రజలు ఎంతో ఇష్టంగా కొనుక్కొని తింటారు. గతంలో ఎక్కువ శాతంలో లభించే ఈ పండ్లు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. ఎక్కువగా పల్లెటూళ్లలో లభించే ఈ పనులను తీసుకొచ్చి రోడ్డు పక్కన, చిన్నచిన్న మార్కెట్లలో విక్రయిస్తుంటారు. 100 రూపాయలకు డజన్ చొప్పున వీటి విక్రయాలు కొనసాగు తుంటాయి. రుచితో పాటు పోషకాలు ఎక్కువగా ఉండడంతో వీటిని తినడానికి ప్రజలు ఇష్టపడతారు.

# బిజెపి హటావో భారత్ బచావో

మొదటిపేజీ తరువాయి..
పలుకుతున్న వినోద్ కుమార్ కరీంనగర్ ప్రజలకు ఉద్ధరిచ్చింది ఏమిటని ప్రశ్నించారు. ఇక బండి సంజయ్ ఒక్కసారైనా కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉన్నారా? అని నిల దీశారు. ఎప్పుడూ రాముని జపం చేస్తూ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మోడీ ముఖం కానీ.. బండి సంజయ్ ముఖం కానీ చూపించి ఓట్లు అడిగే



దమ్ముందా? అని మంత్రి సవాల్ చేశారు. కాంగ్రెస్ కార్యక ర్తలు సైనికుల్లా పని చేసి కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టేందుకు కృషి చేస్తారని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు తన తండ్రి జగపతిరావు ప్రజలకు చేసిన సేవా మార్గంలో తాను పయనిస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. దివంగత నేత జగపతిరావు స్ఫూర్తితో ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి ఆశీర్వా దంతో తన చివరి రక్తబొట్టు వరకు కరీంనగర్ ప్రజలకు సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. బిజెపి, టిఆర్ఎస్ దొందు దొందే అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే ఈసారి జరగ బోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొం డూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ –18: ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించా లని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వ హించేందుకు పెద్దపెల్లి జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . మన పెద్దపల్లి జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం 2 పరీక్ష





కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వ హించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన

**పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ –18: పెద్దపల్లి పట్టణంలో ఉన్న పలు పెట్రోల్ బంక్ లలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిం దనీ పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం, విజ యలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీ లించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరి కరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవా లని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించా ల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని, దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి, డ్రైవర్ ఆప రేటర్ జి.శ్రీనివాస్ , పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, హోమ్ గార్డు ఎండి. అజ్జు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ స్థలంకై జీవో జారీ చేయడం హర్షణీయం

**మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

వేములవాడ, ఏప్రిల్ 18: తెలంగాణలోని 33 జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి హాస్టల్ భవన నిర్మాణం కొరకు కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షనీ యమని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ-మురళి, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు పార్లమెంట్ ఎన్నికల తర్వాత మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీ, కార్పొరేషన్ ఫండ్స్, హాస్టల్స్ భవన బిల్డింగ్ నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలు ఫండ్స్ ఇవ్వాలని, కోకాపేటలో ఆత్మగౌరభావ నిర్మాణం కొరకు 20 కోట్ల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన పార్లమెంటు ఎన్నికలలో అవకాశం ఇవ్వాలని ,నామినేటెడ్ పదవులలో రాజ్య సభలో కానీ, ఎమ్మెల్సీలు కానీ, స్టేట్ కార్పొరేషన్ మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కోరారు.



వైభవంగా వేద పండితుల నడుమ

## శ్రీ సీతారాముల పట్టాభిషేకం

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని కోదండ రామాలయం ఆలయంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించగా, గురువారం వైభవంగా సీతారాముల పట్టాభిషేకాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని పట్టాభిషేకంకార్యక్రమానికి పురోహితులు రమాకాంత్ చారి ఆధ్వర్యంలో ఘనంగా పట్టాభిషేకాన్నినిర్వహించారు.ఈపట్టాభిషేకంకార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనిపట్టాభిషేకాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు, ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి, ఆర్మూర్ పోచయ్య, పర్మినర్సయ్య లతో పాటు పలువురు భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

ఉచితాలు కాదు చట్ట సభల్లో

## బీసీలకు రిజర్వేషన్లు కావాలి

**బీసీ సంక్షేమ సంఘం డిమాండ్**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు కోరారు.గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు.బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ ల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీల వ్యతిరేకమని ఎన్నికల్లో ఆ పార్టీ నీ కూడా బీసీలు బొంద పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , సరోజన ,మనోజ్ కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పండి కాంగ్రెస్ ను గెలిపించండి

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆర్ జీవన్ జీడీకే 11ఇంక్లైన్ లో ఐ.ఎన్. టి యు. సి వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కార్మికుల కష్టాలు బి ఆర్ ఎస్ కళ్ళకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు వచ్చి ఓటు అడగడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.కార్మిక నాయకునిగా అనుభవం ఉన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏం చేశాడని ఓటు అడుగుతున్నాడన్నారు, ఎలక్షన్ కోడ్ పూర్తయిన వెంటనే కార్మికుల సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్మికుల కష్టనష్టాలను గాలికి వదిలేసి ఇపుడు ఓట్లు అడగడం సిగ్గుచేటని మండి పడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి చమర గీతం పాడిన ప్రజలు పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని అధపాతాలానికి తొక్క బోతున్నారని జ్యోతి అని చెప్పారు.ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే తప్పకుండా కార్మికుల సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతామని ,ఇప్పటికే కార్మికుల కారుణ్య నియామకాల ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందజేశామని, పారిశ్రామిక క్షేత్రంలో కార్మికుల కుటుంబాల ప్రయోజనాలను ,యువతను దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన ఇన్స్టిట్యూట్ ను త్వరలోనే ఏర్పాటు చేయనున్నామని, సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక్క కోటి వరకు అందజేయాలని, సింగరేణిలో ఉద్యోగ నియామక వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచేందుకు వెసులుబాటు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేశామని ,త్వరలోనే సింగరేణి ఆధ్వర్యంలో 800వందల మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను లాభాల బాటలో నిలిపితే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించి కార్మికుల ప్రయోజనాలను కాల రాసిందని ఆక్షేపించారు.త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 15 రోజుల్లో జిపిపిపిపిజి ను పునర్నిర్మించాలి

**ఒంటెద్దు పోకడలతో కార్పొరేషన్ కమిషనర్**
**సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తాం**

గోదావరిఖని, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) కోదండ రామాలయ షాపింగ్ కాంప్లెక్స్ లోని జి పిపి పి పి జి కార్యాలయాన్ని 15 రోజులలో పునర్నిర్మించాలని జీపీపీ పీపీజీ అధ్యక్షులు ఎల్. రాజయ్య వ్యవస్థాపక సభ్యులు గుమ్మడి కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సింగరేణి ఎస్టేట్ విభాగం, కార్పొరేషన్ సిబ్బంది ఈ కూల్చివేత కార్యక్రమంలో పాల్గొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 23 ఏళ్ల నుంచి సంస్థ అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తుందని ,గతంలో సింగరేణి యాజమాన్యం ,దేవాదాయ శాఖ అధికారికంగా కోదండ రామాలయం సమీపంలోని 39 గుంటల భూమిని తమకు రాసి ఇచ్చినట్లు చెప్పారు. ఈనెల 12న సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల పేరుతో ముందస్తు సమాచారం లేకుండా తమ కార్యాలయానికి సంబంధించిన కాంపౌండ్ గేటును ఫెన్సింగ్ ను తొలగించారని, పర్యావరణానికి సంబంధించిన వివిధ రకాల మొక్కలను ధ్వంసం చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అడిగితే సింగరేణి ఆర్జీ వన్ జిఎం ఎస్టేట్ అధికారులు కార్పొరేషన్ సిబ్బంది తమకు ఎలాంటి సంబంధం లేదని దాటవేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ కమిషనర్ ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.కూల్చివేసిన వారిపై క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై గవర్నర్,ఎలక్షన్ కమిషన్, రామగుండం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారం ఉందని ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తే



ఊరుకునేది లేదని, ఈ విషయంపై తాము న్యాయపోరాటం చేస్తామని ,అవసరమైతే సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గాని కార్పొరేషన్ గాని స్పందించి తమ కార్యాలయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు విలేకరుల ఈ సమావేశంలో జీపీపీపీపీజి ప్రతినిధులు బాణయ్య, భీమ్ సేన్, నాగరాజు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసంనాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

**కరీంనగర్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ**
**జెండా ఎగురవేద్దాం**
**మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే**
**డా.కవ్వంపల్లి సత్యనారాయణ**



గన్నేరువరం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషిచేసి కరీంనగర్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారంమానకొండూర్ నియోజకవర్గం అల్గునూర్ ఏ ఎం ఆర్ ఉన్నతి కన్వెన్షన్ లో పార్లమెంట్ ఎన్నికల సభ సందర్భంగామానకొండూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహాక సమావేశం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతననిర్వహించడం జరిగింది.ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వోడితల ప్రణవ్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు వెలిచాల రాజేందర్ రావు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులుపాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కథలాపూర్, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): సెర్ప్ ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని కథలాపూర్, భూషణ్రావుపేట, చింతకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డి.ఆర్.డి.ఓ సంపత్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ, పుస్తక నిర్వహణ, మౌలిక వసతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటది వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చూడాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడిఓ శ్రీనివాస్, ఏ.పీ.ఎం నరహరి, సీసీలు అంజయ్య, అశోక్, విజయనిర్మల, విఓఏలు లక్ష్మి, రామకృష్ణ, లక్ష్మి, రైతులున్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన దుర్గం నగేష్ బృందం

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 18: ఎన్టిపిసి ఎస్బిఐ ఉద్యోగి మంథని సతీష్ దంపతుల ద్వితీయ కుమారుడి 21 వేడుకలకు సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్సన్ దుర్గం నగేష్ గురువారం తమ బృందంతో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి బాబు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో చిన్నారి బాబు నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు చీదురు వసంతరావు, ముడిమడుగుల సురేష్, కమ్మగిరి శ్రీకాంత్, చీమల ఆనంద్ ,మధు, వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# తాతకు తగ్గ మనవడు గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ కాక ఇలాఖ**
**కార్మిక క్షేత్రంలో తిరుగులేని నేత కాక**

కరీంనగర్/మంథని, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని లోక్సభ నియోజకవర్గం నుండి గడ్డం వెంకటస్వామి కాక ప్రాతినిధ్యం వహించారు. భారత జాతీయ కాంగ్రెస్ పొలిటికల్ పార్టీలో ఒక ముఖ్య సభ్యులుగా కూడా వ్యవహరించారు వెంకటస్వామి "కాక" గా అందరికీ సుపరిచితులు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గడ్డం వెంకటస్వామి హైదరాబాద్ లో పేదోళ్ల ఇంటి వెలుగయ్యారు. పేదలు కార్మికుల సంక్షేమం కోసం నిజాయితీతో కష్టపడి పనిచేస్తే ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నది కాకాను చూస్తే నిజమనిపిస్తుంది. ట్రేడ్ యూనియన్ మూమెంట్ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన కాకా వెంకటస్వామి హైదరాబాదులో వేలాది కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. సర్కారీ స్థలాల్లో వారితో గుడిసెలు వేయించి గుడిసెల వెంకటస్వామిగా ప్రసిద్ధిక్ ఎక్కారు. అప్పుడు కాక పేదలు కార్మికులకు వేయించిన గుడిసెలు ఈరోజు కోట్ల రూపాయల ఆస్తులు అయ్యాయి. అలా వారికి కొండంత అండగా నిలిచారు. వెంకట స్వామి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన కాక మలిదశలో తన చిరకాల స్వప్నం సహకారం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో అత్యంతమైన సిడబ్ల్యుసి సభ్యుడి పదవిని వదులుకున్నారు. తన ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్లారా చూసి ఆయన ఈ లోకాన్ని వీడారు.

**అలా ఎంపీ అయిన కాకా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ కేంద్రమంత్రిగా ఎదిగారు.**

గుడిసెల వెంకటస్వామిగా ఎలా గుర్తింపు పొందారంటే.

అప్పట్లో హైదరాబాద్ నగరంలో వెంకటస్వామి ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో నిరుపేదలు, రిక్షాపుల్లర్సను సమీకరించి 70వేల గుడిసెలు వేయించారు. ముందుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేయించడం, తర్వాత ఆ గుడిసెకు మున్సిపాలిటీ



నుంచి ఇంటి నంబరు తీసుకోవడం, ఆపై కరెంటు,నల్లా కనెక్షన్ పెట్టించుకొని పక్కా ఇల్లు కట్టుకోవడానికి వెంకటస్వామి పేదలకు సహకరించారు. దీంతో ఈయనకు గుడిసెల వెంకటస్వామి అని పేరొచ్చింది.

**కాకా కుటుంబం పాగా ఎలా వేసిందంటే**

నిత్యం ప్రజలతో కలిసి మెలసి ఉండే వెంకటస్వామికి పెద్దపల్లి ఓటర్ల నుంచి అభిమానం లభించింది. 70వేల గుడిసెలు వేయించి పేద ప్రజల అభిమానాన్ని పొందిన గుడిసెల వెంకటస్వామి ఆ చొరవతోనే పెద్దపల్లి నుంచి నాలుగుసార్లు ఎంపీగా విజయకేతనం ఎగురవేశారు. ''పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడ్ స్థానం కావడం, అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా, విధేయుడిగా ఉండి పనిచేస్తున్న కాకా పాగా వేయగలిగారు, ఎంపీగా వరుస విజయాలతోనే కేంద్రమంత్రి కాగలిగారు''అని కరీంనగర్ జిల్లాకు చెందిన బీసీ సంఘం నాయకుడు బీఎస్ రాములు 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు.

''కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో మంచి పనులు చేసిన కాకా కుటుంబం అంటే తెలంగాణలో ఏర్పడిన బ్రాండ్ ఇమేజ్ వల్లనే ఆయన ఇద్దరు కుమారులు గడ్డం వివేక్, గడ్డం వినోద్ లు ఎమ్మెల్యేలయ్యారు'' అని బీఎస్ రాములు పేర్కొన్నారు. కాకా అనంతరం వారసత్వంగా ఆయన కుమారులు, ఆయన మనవడు రాజకీయ రంగప్రవేశం చేశారని బీఎస్ రాములు విశ్లేషించారు.

**పెద్దపల్లి పార్లమెంట్ కాకా కుటుంబ కంచుకోట**

కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఉద్దండుడిగా గుర్తింపు పొందిన గడ్డం వెంకటస్వామి(కాకా) పెద్దపల్లి ఎస్సీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు విజయం సాధించారు. దీంతో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం 1989 పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొట్టె భూపతిపై కాకా మొదటిసారి విజయం సాధించారు. అనంతరం 1991 లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో కాకా రెండో సారి విజయ దుందుభి మోగించారు. 1996 పార్లమెంట్ ఎన్నికల్లోనూ తన సమీప టీడీపీ అభ్యర్థి సుద్దాల దేవయ్యపై 65,465 ఓట్ల ఆధిక్యంతో హ్యాట్రిక్ విజయం సాధించారు.2004వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ పెద్దపల్లి ఎంపీగా కాకా తిరుగులేని విజయం సాధించారు.

**ప్రజలకు కాకా సేవ చేసిండు**

పెద్దపల్లి ఎంపీగా, కేంద్రమంత్రిగా జి వెంకటస్వామి ప్రజలకు సేవ చేసిండని కాకా బయోగ్రఫీని రాసిన పుస్తక రచయిత పి చంద్ యాదగిరి 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. కాకా రాజకీయం, ఆయన చేసిన సేవలపై యాదగిరి 'మేరా సఫర్'పేరిట ఓ పుస్తకాన్ని రాశారు. ఎస్సీ రిజర్వు నియోజకవర్గమైన పెద్దపల్లిలో ఎస్సీ సంఘంలో చురుకుగా పనిచేసిన కాకా ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి సత్తా చాటారని యాదగిరి వివరించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేయడం, తెలంగాణ సాధన ఉద్యమానికి కాకా పాటుపడ్డారని ఆయన పేర్కొన్నారు.

**రెండు సార్లు ఓటమి**

1998,1999 పార్లమెంట్ ఎన్నికల్లో కాకా ఓటమి చవి చూశారు. అనంతరం మళ్లీ 2004 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన జి వెంకటస్వామి ఘన విజయం సాధించారు. తండ్రి బాటలో రాజకీయాల్లోకి వచ్చిన కాకా కుమారుడు, విశాఖ ఇండస్ట్రీస్ అధిపతి డాక్టర్ జి. వివేకానంద్ 2009 పార్లమెంట్ ఎన్నికల్లో 34.7 శాతం ఓట్లతో తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై 49,083 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు. అలాగే చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన వివేక్ వెంకటస్వామి మళ్లీ ఎమ్మెల్యే అయ్యారు.

**రెండో కుమారుడి రాజకీయం**

కాకా రెండో కుమారుడు గడ్డం వినోద్ కూడా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నుంచి కాకా కుమారుడు గడ్డం వినోద్ ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్ర మంత్రి అయ్యారు. 1999,2009, 2010 ఉప ఎన్నికల్లో చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జి వినోద్ ఓటమి చవి చూశారు. అనంతరం మళ్లీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు.

**ఎన్నికల బరిలో కాకా మూడో తరం వారసుడు**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పాగా వేసిన కాకా కుటుంబం నుంచి మూడోతరానికి చెందిన గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగారు. అమెరికా యూనివర్శిటీలో డిగ్రీ చదివిని వంశీకృష్ణ కురువృద్ధుడు కాకాకు మనవడు. తండ్రి వివేక్ చెన్నూర్ ఎమ్మెల్యేగా, బాబాయి గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. కాకా మనవడితో మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ఢీ కొంటున్నారు. బీజేపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ బరిలోకి దిగారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి జి శ్రీనివాస్ ను మార్చి ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ అయిన బి వెంకటేష్ నేతకు టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది.



## తొలి రోజు నాలుగు నామినేషన్లు స్వీకరణ

**పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -18: పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజ్ కుమార్, నూకల నవీన్ , అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. <

## నూతన నియామకం

సుల్తానాబాద్ ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు కలవల శ్రీనివాస్ గారిని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి గారి ప్రీతం నియమించడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు నగరి గారి ప్రీతం గారికి కలవల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా**
**పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటి అయిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**
**సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ - 18: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా ను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించడం జరిగింది. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పని తీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచా రం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

**అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) : నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలో గల బీమారం, మేడిపల్లి మండలాల్లోని భీమారం, లింగంపేట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి నాణ్యత గల వరిని కొనుగోలు చేయాలని కేంద్ర ఇంఛార్జిలను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రంలోని వారికి ఓఆర్ఎస్ పాకెట్స్ లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## వసతి గృహాల నిర్మాణానికి స్థలం కేటాయింపుకై ఉత్తర్వులు జారీ



GOVERNMENT OF TELANGANA
REVENUE (LAND ADMINISTRATION.I) DEPARTMENT

Memo.No.6712/Land Admin.I(1)/2024-1 Dated:06.04.2024.

Sub:- Revenue Department – Request for allotment of Government land to an extent of Ac.2-00 gts for construction of Munnuru Kapu Boys and Girls Hostels in 33 Districts - Detailed report called for - Reg.

Ref:- From Sri Ponnam Prabhakar, Minister for Transport, BC Welfare, D.O. Lr.No.309/M(T&BCW)2024, Date:01.03.2024 along with representation of Sri Aadi Srinivas, MLA Vemulawada Assembly-28, Rajanna Siricilla District, Lr.No.80/GW/AS/2024, Dt:27.01.2024 received through the Chief Minister's Office, Unique No.608/CMP/2024, Dt:02.03.2024.

***

A copy of the reference cited, together with its enclosures is sent herewith to the Chief Commissioner of Land Administration, Telangana State, Hyderabad and he is requested to examine the request made therein and furnish a detailed report to Government, as per rules in vogue.

T.SHEKHAR
ADDITIONAL SECRETARY TO GOVERNMENT(FAC)

To
The Chief Commissioner of Land Administration,
Telangana State, Hyderabad (w.e).
Copy to:
The P.S to OSD to Chief Minister(VS),
Dr.B.R.Ambedkar Telangana State Secretariat,
Hyderabad.
The P.S to Hon'ble Minister for Transport,
BC Welfare,
Room No.5F-27, 5th Floor,
Dr.B.R.Ambedkar Telangana State Secretariat,
Hyderabad.
Sri Aadi Srinivas, MLA,
Government Whip, Telangana State,
H.No.8-4-6/1, Sai Nagar,
Vemulawada-505302,
Rajanna Siricilla District.
Sc/Sf.

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

వేములవాడ, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రములోని 33 జిల్లాలో మున్నూరుకాపు సామాజిక వర్గమునకు చెందిన బాలబాలికల విద్యార్థులకు వసతికై హాస్టల్స్ నిర్మాణము, తద్వారా మున్నూరు కాపు సామాజిక వర్గంలోని పేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఎంతో ఉపయోగపడేలా ప్రతి జిల్లా నందు 2 ఎకరాల స్థలము కేటాయింపు చేయుటకు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్నికోరారు. దానికి సానుకూలంగా స్పందించి, తెలంగాణ ప్రభుత్వం చిప్ కమిషనర్ ల్యాండ్ ఆడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ వారిని స్థల కేటాయింపు పరిశీలించి, రిపోర్టు అందజేయాలని ఉత్తర్వులను జారీ చేశారు.

## గంగనాల ఆయకట్టుకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి


**సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికితీసుకువచ్చిన ఎంపీటీసీలు..**




మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గంగనాల ఆయకట్టు పైన ఉన్న కాలువకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని యమాపూర్ ఎంపిటిసి భోరిగాం వివేకవర్ధిని అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈసందర్భంగా పలు శాఖల పైన సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం డబ్బా ఎంపిటిసి దేశెట్టి శాంత మాట్లాడుతు గ్రామంలో ప్రత్యేక అదికారులు అందుబాటులో ఉండాలనికోరారు.గంగనాల అయకట్టు క్రింద 3 వేల ఎకరాల అయకట్టు ఉందని సంబదిత శాఖ అదికారులు స్పందించి కాలువ పర్యవేక్షణ చేసీ సాగునీరుఅందించాలన్నారు. యమాపూర్ వేంకటాద్రి చెరువు గేట్లు చెడిపోవడం ద్వారా చెరువులో నీరు నిలవటం లేదని మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో వేసవి కాలం దృశ్య ఏ గ్రామంలో తాగునీటి సమస్యలు ఉండకుండ చూడాలని అదికారులనుఅదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రాజేంధ ర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నోమల లక్ష్మరెడ్డి ,కోప్షన్ ఎలేటి చిన్న రెడ్డి ఎంపీటీసీ, మండల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకటరాయుళ్లపై కేసు నమోదు

గంభీరావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట గ్రామ శివారులో రాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు గంభీరావుపేట పోలీసులు తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ మరియు సిబ్బంది పట్టుకొని వారి నుండి 52 పేక ముక్కలు, 4360/- రూపాయలు, 5 సెల్ ఫోన్లు, మూడు బైకులు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన ఎస్సై రామ్మోహన్




# పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంకు ఒరిగిందేమిలేదు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ, వాకర్సును కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయమని కోరుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ



రాష్ట్రానికి ఏమైనా ఇచ్చినారా, విభజన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంటు తలుపులు మూసి ఏర్పాటు చేశారని చెప్పిన నరేంద్ర మోడీ, ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అమరవీరులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచారన్నారు. హిందూ భక్తుడిని అని చెప్పుకుంటున్న బండి సంజయ్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని ప్రశ్నిస్తున్నారన్నారు. మేము కూడా రాముడి భక్తులం నిన్న శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించామని, శ్రీరాముడు అందరివాడన్నారు. రాముడు ఫోటోతో పాటు నరేంద్ర మోడీ బండి సంజయ్ ఫోటోతో కూడిన ఫోటోలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ఓట్లు అడుగుతున్నారని, ఇది సిగ్గుచేటన్నారు. ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీతో పాటు ఇంకా మిగిలి ఉన్న హామీలను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామ్అన్నారు. నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు తిరుపతికి వారానికి రెండు రోజుల రైలు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే, దీన్ని రోజువారిగా చేయించలేని దద్దమ్మ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, వినోద్ కుమార్ అన్నారు. ఎలక్ట్రో బాండ్ల ద్వారా అవినీతి డబ్బులు తీసుకుంటున్న నరేంద్ర మోడీ, పరోక్షంగా అవినీతిని ప్రోత్సహించినట్టే. ఉదాహరణకు శరత్ చంద్రారెడ్డి 500 కోట్ల వాళ్లు బిజెపి పార్టీకి ఇవ్వడం ఇందుకు నిదర్శనం అని అన్నారు.

# అభివృద్ధి చేస్తాడు ఆదరించండి

**కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలి డాక్టర్ బోయినపల్లి మాధవి**

ఇల్లంతకుంట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి ఎప్పుడు అభివృద్ధి కోసమే ఆరాటపడే గొప్ప వ్యక్తిత్వం కల మనిషి రాజకీయాలకు అతీతంగా పని చేసి ప్రజానాయకుడిగా ప్రజలు ఆశీస్సులు అందుకుంటున్న బోయినపల్లి వినోద్ కుమార్ ను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి అన్నారు.మండలంలోని గాలిపల్లి, తాళ్లపల్లి, ఇల్లంతకుంట, అనంతగిరి గ్రామాల్లో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తో కలిసి ఉపాధిహామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి మాధవి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లో ఉంటూ నిత్యం ప్రజల్లో ఉన్నారని కానీ బండి సంజయ్ ఎంపీగా గెలిచి హైదరాబాద్ కు పరిమిత మయ్యారని పేర్కొన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో బండి సంజయ్ ఐదు కొత్తల పని చేయలేదని ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. బండి సంజయ్ ఐదేళ్ల కాలంలో ఒక్క గుడి తేలేదు ఒక్క బడికి నిధులు తేలేదని పేర్కొన్నారు. ఎప్పుడు ప్రజల మనోభావాలతో బండి సంజయ్ రాజకీయం చేస్తారని అన్నారు.బోయినపల్లి వినోద్ కుమార్ 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్-మనోహరబాద్ రైల్వేలైన్ తెచ్చారని...కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఆరాగ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అరగ్యారెంటీ కూడా అమలు చేయలేద



న్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బాగా ఆలోచించి విద్యావంతుడు.. అభివృద్ధి చేసే నాయకుడైన బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఆర్. సి.కమిషన్ తో టి.పి.సి.ఏ.చర్చలు

**తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి) : వేతన సవరణ కమిషనర్ శివశంకర్ ఆహ్వానం లేఖ నెంబర్ .04/పి.ఆర్.సి.1/2023-6 తేదీ.1-04-2024 ద్వారా ఆహ్వానించిన మేరకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బి.ఆర్.కె.భవన్ లో కలిసి వేతన సవరణ లో ఆమోదించవలసిన అంశాలపై చర్చలు జరిపినట్లు ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. చర్చించిన అంశాలను పెన్షనర్ల సమాచారం కోసం ఆయన వివరించారు.ఫిట్మెంట్ 40 శాతం తగ్గకుండా ఇవ్వాలని,పెండింగులో ఉన్న 3 డి.ఏ.లను విడుదలచేయాలని,గ్రాట్యుటీ 16లక్షల నుండి 20లక్షల



కుపెంచాలని,అడిషనల్ ఖ్వాంటము పెన్షన్ 65 ఏళ్ల వారికి 15 శాతం ఆదనముగా చెల్లించాలని,ఇట్టి పెన్షన్ 65 ఏళ్ళు నిండిన మొదటి తేదీనే చెల్లించాలని,అంత్యక్రియలకు రూ.50 వేలు మంజూరు చేయాలని,ఈ కుబేర్ పథకం రద్దు చేయాలని,వేములవాడ,భద్రాచలం,యాదాద్రి దేవాదాయపెన్షనర్లకు,గ్రంధాలయ,వాటర్ వర్క్స్,మార్కెట్ కమిటీల,సహకార సంస్థలు,సింగరేణి కాలరీస్ పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షనర్స్ మాదిరిగా నగదు రహిత ఆరోగ్య కార్డులను ఇవ్వాలని,ఒక శాతం కంట్రిబ్యూషన్ తో పరిమితి లేకుండా అన్ని కార్పోరేట్,ప్రభుత్వ నిమ్స్ తదితర ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని,వైద్య అలెవెన్సులు రూ.2000 ప్రతినెలాచెల్లింపునకు ,తదితర ప్రయోజన డిమాండ్స్ఆమెదించాలని వేతన సవరణ కమిషనర్ కు వివరించినట్లు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నవనీత రావు, రాష్ట్రకార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, రాష్ట్ర,జిల్లా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

కొడిమ్యాల,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):అంగన్వాడీల ద్వారా పిల్లల్లో మానసిక,శారీరక అభివృద్ధితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని సీడీపీఓ నర్సింగరాణి అన్నారు.కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ప్రీ స్కూల్,గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీకి పిల్లలను పంపడం ద్వారా మానసిక,శారీరక అభివృద్ధితో పాటు పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందని,మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీలకు పంపాలని అన్నారు.అంగన్వాడీ నుండి ప్రైమరీ పాఠశాలకు వెళ్లే పిల్లలకి ప్రీ స్కూల్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.ఐసీడిఎస్ సూపర్వైజర్ ఉమ , ప్రధానోపాధ్యాయులు మాధవి,కార్యదర్శి శేఖర్,ఏఎన్ఎమ్ లు,అంగన్వాడీ టీచర్లు అర్చన,రాంబాయి,సుజాత, జమున,పిల్లల తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

